ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 148 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## భారత్‌లోనూ సింగపూర్ సృష్టి
### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

సింగపూర్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగ్‌పూర్'లను సృష్టించా లనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు. "భారత్‌లో అనేక సింగపూర్‌లను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ని ..మిగతా 2లో

# ఏఐతో సరికొత్త భవిష్యత్తు




### ప్రపంచగతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు
### ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
### కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
### గ్లోబల్ ఏఐ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవి, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది.. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఏఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ ..మిగతా 2లో



## ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్
### పోలీసుల చేతిలో ఆరుగురు మావోలు హతం

భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలు తుపాకీ మోతలతో దద్దరిల్లిపోతోంది. దంతెవాడ ఎన్కౌంటర్ మరువకముందే ములుగు జిల్లా సరిహద్దుల్లో మరో ఎన్కౌంటర్ జరిగింది. భద్రాద్రి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలు తుపాకీ మోతలతో దద్దరిల్లిపోతోంది. దంతెవాడ ఎన్కౌంటర్ మరువకముందే ములుగు జిల్లా సరిహద్దుల్లో మరో ఎన్కౌంటర్ జరిగింది. ములు గు, కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా సరిహద్దు దామెర తొడుగు అటవీ ప్రాంతంలో పోలీసులకు మావో యిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెం దగా మరి కొందరు గాయపడినట్టు తెలుస్తోంది. ఎదురుకాల్పుల ఘటనలో ఆరుగురు మావోయి స్టులు మృతిచెందారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం సవిరీపంలోని అటవీ ప్రాంతం లో పోలీసులు-మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. మృతుల్లో మణు గూరు ఏరియా కమిటీ ..మిగతా 2లో

### నేటి నుండి వరద సాయం
## 10 వేలు పంపిణీ




## అప్పటిదాకా సైలెంట్‌గా ఉంటే మంచిది!



### హసీనాకు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ యూనస్ హెచ్చరిక

ఢాకా, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): హింస ప్రజ్వరిల్లడంతో దేశం నుంచి పారిపోయి భారత్‌లో తల దాచుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ మహమ్మద్ యూనస్ హెచ్చరికలు జారీ చేశారు. దేశం నుంచి పారిపోయి ఇక్కడ తలదాచుకుంటూ ప్రకటనలు చేయడం పట్ల మండిపడ్డారు. భారత్ నుంచి ఆమె రాజకీయ వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని, అది ఇరు దేశాలకు ఇబ్బంది కలిగిస్తుందని అన్నారు. ఆమెను తమకు అప్పగించాలని భారత్‌ను ఢాకా కోరేవరకు ఆమె మౌనంగా ఉండాలని హెచ్చరించారు. ఆయన పీటీఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను ప్రస్తావించారు.బంగ్లాలోని అవామీ లీగ్ పార్టీ తప్ప మిగతావన్నీ ఇస్లామిస్ట్ పార్టీలని, హసీనా లేకపోతే బంగ్లా మరో అఫ్ఘనిస్థాన్‌లా మారిపోతుందన్న ఆలోచనను భారత్ విడనాడాలని యూనస్ అన్నారు. హసీనా భారత్‌లో ఆశ్రయం పొందడంతో ఏ ఒక్కరూ సౌకర్యంగా లేరని, అందుకే తాము ఆమెను భారత్ నుంచి రప్పించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

### కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై
## తీర్పు రిజర్వ్
### తీర్పును 10కి వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ, మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ ..మిగతా 2లో

## ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల్లో స్థానికత
### స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులే
### హైకోర్టులో విచారణ... తీర్పు వెలువరించిన ధర్మాసనం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి స్థానికత వివాదంపై పూర్తిస్థాయి వాదనలను విన్న హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టత ఇచ్చింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిర్ధరణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని హైకోర్టు తీర్పు ..మిగతా 2లో



## న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయం



### కొత్త చట్టాల మేరకు హంతకులకు జీవిత ఖైదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ ఏడాది జులై 1 నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓ హత్య కేసుకు సంబంధించి బిహార్‌లో ఇద్దరికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఘటన జరిగిన 48 రోజుల్లోనే వారికి దోషులుగా తేల్చి శిక్ష ఖరారు చేయడం గమనార్హం. బిహార్ లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాదిహ్ గ్రామానికి ..మిగతా 2లో



### విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్
## జివో విడుదల
### ఉపాధ్యాయ దినోత్సవంలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు కూడా తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అలాగే విద్య నేర్పుతున్న గురువులకు ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ..మిగతా 2లో

# ఏఐతో సరికొత్త భవిష్యత్తు



మొదటి పేజీ తరువాయి...

రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాధించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.



## భారత్‌లోనూ సింగపూర్ సృష్టి

మొదటి పేజీ తరువాయి...

సాధించేందుకు మనం సహకరించుకోవడం సంతోషంగా ఉంది. మంత్రుల స్థాయిలో నిర్వహించిన చర్చలు ఇందుకు ఓ మార్గనిర్దేశం అవుతాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానిగా లారెన్స్ బాధ్యతలు చేపట్టిన తొలిసారి భేటీ అయ్యామని గుర్తుచేసిన మోదీ.. యువ నాయకత్వంలో సింగపూర్ మరింత పురోగతి సాధిస్తుందని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ, డిజిటలైజేషన్, మొబిలిటీ, తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల్లో సహకరించుకోవడంపై ఇరువురం చర్చించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, సింగపూర్ ప్రధానిగా లారెన్స్ వాంగ్ మే నెలలో బాధ్యతలు చేపట్టారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన లీ సీన్ లూంగ్ (72) వైదొలగడంతో డిప్యూటీ పీఎంగా ఉన్న లారెన్స్ ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

## ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల్లో స్థానికత

మొదటి పేజీ తరువాయి...

వెలువరించింది. కాళోజీ నారాయణరావు వైద్య యూనివర్సిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించింది.మెడికల్ అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ రూల్ '3ఏ'ను చేరుస్తూ ప్రభుత్వం జీవో 33ను జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ కొనసాగించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.మయూర్‌రెడ్డి, డి.వి.సీతారాంమూర్తి తదితరులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు. ఇతర రాష్ట్రాల వారితోపాటు భారతీయ మూలాలున్న ప్రవాసులు ఇక్కడ 4 ఏళ్లు చదువుకుంటే 85 శాతం స్థానిక కోటా కింద అవకాశం దక్కించుకుంటారన్నారు. దీనివల్ల తెలంగాణలో పుట్టిపెరిగిన వారికి నష్టం వాటిల్లుతుందన్నారు. స్థానిక కోటా ఇక్కడ నివాసం ఉన్నవాళ్లకే అడుగుతున్నామని, చదువుకున్నవారు అన్న దానిపై అడగడం లేదన్నారు. ఉద్యోగులు బదిలీ కావడం వంటి పరిస్థితుల్లోనూ.. అలాగే మెరుగైన విద్య కోసం.. ఇంటర్ మరో రాష్ట్రంలో చదువుకున్న తెలంగాణ విద్యార్థి స్థానికుడు కాదనడం సరికాదన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగుల పిల్లలకు అవకాశం ఇస్తామన్న ప్రభుత్వం.. ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు అవకాశం నిరాకరించడం వివక్ష చూపడమేనన్నారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ఈ జీవో తీసుకువచ్చినట్లు తెలిపారు. నిబంధనలు తీసుకువచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి ఇరుపక్షాల వారు పలు సుప్రీంకోర్టు, హైకోర్టుల తీర్పులను ధర్మాసనం ముందుంచారు. వాదనలను విన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజే జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం తీర్పును వెలువరించింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం పేర్కొంది. స్థానికత నిర్ధారణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని సచించింది. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని స్పష్టం చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల్లో స్థానికత జీవోకు సంబంధించిన అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. వైద్యారోగ్యశాఖ జారీ చేసిన జీవోను పలువురు విద్యార్థులు సవాల్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్ష రాసే సమయానికి విద్యార్థి వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికుడిగా పరిగణించాలంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పేర్కొంది. సర్కారు జారీ చేసిన ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కి విరుద్ధమని పిటిషన్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆయా పిటిషన్లపై వాదనలు విన్న సీజే ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది.



## న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయం

మొదటి పేజీ తరువాయి...

చెందిన తారకేశ్వర్ సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. డాబాపై నిద్రిస్తున్న వారిని విచక్షణా రహితంగా పొడిచారు. ఈ ఘటనలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోగా.. భార్య తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం వీరిద్దరినీ దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. గురువారం వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ.. కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.

## విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ జివో విడుదల

మొదటి పేజీ తరువాయి...

మొత్తం 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేశామని అన్నారు. రాష్ట్రంలో వరదల సమస్యల వల్ల సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. 'ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా మన విద్యావ్యవస్థ లేదు. మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే నైపుణ్య యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం. రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీ పడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులది కీలకపాత్ర. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను మన గురువులు చక్కగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు చక్కగా సహకరించారు. గురువులు ఎంత గొప్ప వాళ్ళైతే సమాజం కూడా అంత గొప్పగా మారుతుందని భట్టి విక్రమార్క అన్నారు. విద్యను, గురువులను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. మరో 6 వేల ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 27, 862 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఇవాల్టి నుండే అమలు చేస్తున్నామని.. జీవో కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని.. అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు , ఎమ్మెల్యేలు కోదండరాం, నర్సిరెడ్డి, రఘోత్తం రెడ్డి , ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన , శృతి ఓజా , ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వరద సాయం 10 వేలు పంపిణీ

### మంత్రి పొంగులేటి

ఖమ్మం సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): పాలేరు నియోజక వర్గం లోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొం గులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విప త్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నా రు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్ద తండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్ర వాహనంపై కలియతిరుగుతూ పరిశీ లించారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.కట్టు బట్టలతో సహా అనేక కుటుం బాలు నష్టపోయాయన్నారు.మహిళలకు రెండు చీరలు, పురుషుల కు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్‌లను అందించను న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రిక ఆవిష్కరించిన గద్వాల్ ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆద్వర్యంలో ఈనెల 27 జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య మహాసభ హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు గోవిందు, భగీరథ వంశీ, డి. వైఎస్ రామన్న, ధర్మ నాయుడు, గంజి పేట రాజు, జర్నలిస్టులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు డి వెంకటన్న, శాంతిరాజు, తాటికుంట తిరుమల్, ఎస్ తిరుమలేష్, మన్నపురం రాముడు, సురేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి...

వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేయడంతో.. కేజీవ్రాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. క ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఈ ఆగస్ట్‌లో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన ముగ్గురు.. ఢల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆప్ పార్టీ కమ్యూనికేషన్ మాజీ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌లు బెయిలుపై విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో గతంలో అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదల్కెన సంగతి తెలిసిందే.



## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన ఘటన గురువారం గద్వాల మండల పరిధిలోని జంగన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నాగరాజు పశువులను వ్యవసాయ పొలంలో మేతకు తీసుకెళ్లాడు. ఈక్రమంలో ఓ ఎద్దు పొలం పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర మేత మేస్తుండగావప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. రూ.80వేలు విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించారు.

## ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

కార్యదర్శి లచ్చన్న సహా ఆయన దళానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు గుర్తించారు. ఈ కాల్పుల్లో గ్రేహౌండ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. రఘునాథపాలెం ప్రాంతంలో గత కొంతకాలంగా ఈ దళం కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఈ దళానికి లచ్చన్న నాయకత్వం వహిస్తున్నారు. మృతుల్లో లచ్చన్నతో పాటు తులసి, శుక్రాం, రాము, దుర్గేష్, కోసి ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు గడ్డుకాలం ఉన్నట్టు ఉంది. వరుస ఎన్‌కౌంటర్లు వారికి కంటివిరీద కనుకులేకుండా చేస్తున్నాయి. బుధవారం ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది వరకు మృతి చెందారు. ఇప్పుడు తెలంగాణలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు హతమయ్యారు. సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా సరిహద్దు దామెర తొడుగు అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా మరి కొందరు గాయపడినట్టు తెలుస్తోంది. ఎదురుకాల్పుల ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం సవిరీపంలోని అటవీ ప్రాంతంలో పోలీసులు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మృతుల్లో మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న సహా ఆయన దళానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు గుర్తించారు. ఈ కాల్పుల్లో గ్రేహౌండ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. రఘునాథపాలెం ప్రాంతంలో గత కొంతకాలంగా ఈ దళం కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఈ దళానికి లచ్చన్న నాయకత్వం వహిస్తున్నారు. మృతుల్లో లచ్చన్నతో పాటు తులసి, శుక్రాం, రాము, దుర్గేష్, కోసి ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు గడ్డుకాలం ఉన్నట్టు ఉంది. వరుస ఎన్‌కౌంటర్లు వారికి కంటివిరీద కనుకులేకుండా చేస్తున్నాయి. బుధవారం ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది వరకు మృతి చెందారు. ఇప్పుడు తెలంగాణలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు హతమయ్యారు.



# రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్‌ను బదిలీ చేయాలి




రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన చెపుడుతున్న రెవెన్యూ ఉద్యోగులు, బీ ఎం ఈ యూ నాయకులు.. నిరసనలో పాల్గొన్న ఉద్యోగ సంఘం నాయకుడు కె. శంకర్

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ను బదిలీ చేయాలని, భాగ్య నగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఈయూ) అధ్యక్షుడు కె. శంకర్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం రెవెన్యూ సెక్షన్ లో పనిచేసే అధికారులు, సిబ్బంది ముకుమ్మడిగా డిప్యూటీ కమిషనర్ కు వ్యతిరేకంగా గురువారం సర్కిల్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. రాజేంద్రనగర్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు గురువారం బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీ.ఎం.ఈ యూ అధ్యక్షుడు కె. శంకర్ మాట్లాడుతూ.... రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న అన్ని శాఖల సిబ్బందిని తన చెప్పుచేతల్లో పెట్టుకోవాలని డిప్యూటీ కమిషనర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. డీసీ చెప్పిన పని చేయకుంటే మెమోలు ఇచ్చి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మండిపడ్డారు. ఆరోగ్య సమస్యలపై సెలవులు అడిగితే ఇవ్వకుండా ఉద్యోగులను వేధిస్తున్నారని తెలిపారు. ప్రతి పనికి ఓ రేటును ఫిక్స్ చేశారని, పనులు కావాలంటే పైకం చెల్లించాల్సిందే అన్నారు. 25 సంవత్సరాలుగా నగరంలో నే విధులు నిర్వహిస్తూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. డీసీ కె. రవికుమార్ ను బదిలీ చేసేంతవరకు కలెక్షన్ ను వసూలు చేయమని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో రాజేంద్రనగర్ టి ఐ లు యాదయ్య, మహేందర్ గౌడ్, జగన్, ప్రవీణ్ బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### సమయానికి విధులకు హాజరు కావాలన్నందుకు తనపై లేనిపోని నిందలు వేస్తున్న సిబ్బంది: డీసీ కె. రవికుమార్

గ్రేటర్ కమిషనర్, మేయర్ ఉత్తర్వుల మేరకు సమయానికి విధులకు హాజరు కావలసిందిగా కింది స్థాయి సిబ్బందిని కోరడం తన తప్పైందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ అన్నారు. ఉన్నతాధికారుల ఉత్తర్వులను బేకతరు చేసినందుకు మెమో ఇస్తాను అన్నందుకు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారుల ఆంక్షల మేరకు నెలలో మూడు రోజులు ఆఫీస్ కి లేటుగా వస్తే ఒక సీఎల్ వేయమని తెలిపారన్నారు. ఆస్తిపన్ను ఆగస్టు నెలలో 45 శాతం మాత్రమే వసూలు చేసారని తెలిపారు. ఆఫీసుకు రాకుండా... లీవ్ పెట్టకుండా... కనీసం సమాచారం ఇవ్వకుంటే ఎలా కన్సిడర్ చేయాలని ప్రశ్నించారు. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ టార్గెట్ రీచ్ కావాలని పదే పదే చెప్పినటికీ పెడచెవిన పెట్టారని తెలిపారు. ఏఎంసీ జయప్రకాష్ కు ఇంతకుముందే విధులకు సరిగ్గా హాజరుకావాలని తెలుపుతూ రెండుసార్లు మేమోలు ఇవ్వడం జరిగిందని, దానికి ఆయన రిప్లై కూడా ఇచ్చారని తెలిపారు. మూడోసారి మెమో ఇస్తాను అన్నందుకే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందు కుంటున్న స్వప్న శ్రీ రామ్

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా స్వప్న శ్రీ రామ్

బుద్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా కాటేదాన్ శాంతినగర్‌లో గల రవి బ్రిలియంట్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు స్వప్న శ్రీ రామ్ అవార్డును తీసుకున్నారు. గురువారం సాయంత్రం రవీంద్ర భారతి లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ల తోపాటు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆమె జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా మేమేంటోను అందుకున్నారు. స్వప్న శ్రీ రామ్ 15 సంవత్సరాలుగా శాంతినగర్ లో గల రవి బ్రిలియంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా ఉంటూ అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారు.




రవి బ్రిలియంట్ హై స్కూల్ ప్రదానోపాధ్యాయురాలు స్వప్న శ్రీ రామ్

# కార్మికులు సమస్యలపై సిఐటియు సర్వే

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం) కార్మికుల సమస్యలపై సిఐటియు సర్వే చేపట్టింది. గురువారం సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్ సర్వే చేశారు. ఈ సందర్భంగా రుద్ర కుమార్ పరిశ్రమల కార్మికుల స్థితిగతులు కార్మికుల కనీస వేతనం ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలలో జరుగుతున్న ఉత్పత్తి క్లస్టర్ లో ఉన్న సమస్యల మీద సర్వే చేస్తున్న సందర్భంలో బీహార్ రాష్ట్రానికి చెందిన. సెంటు గుప్త అనే కార్మికుడు వయసు 40 నుండి 45 మధ్యల ఉంటుంది రెక్స్ ఫుడ్ బిస్కెట్ పరిశ్రమలో పనిచేస్తున్న సందర్భంలో జులై 27వ తేదీన సమయంలో మిషన్ దగ్గర తన విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఆకస్మాత్తుగా మోటారు స్లో అయి అందులో ఉన్న పిండిని బయటకు తీస్తున్న సందర్భంలో కార్మికుడి కుడి చెయ్యి సంబంధించిన మూడు వేళ్ళు కోల్పోయాడు. చికిత్స నిమిత్తం పరిశ్రమ యజమాని ఆసుపత్రికి తరలించి శాస్త్ర చికిత్స చేయించి పంపించడం జరిగింది. కార్మికుడికి ఎలాంటి వేతనం ఇవ్వకుండా. కార్మికుడు చేయి ప్రస్తుతానికి భోజనం చేయలేకుండా ఆ చేతితో కనీసం నీళ్లు తాగలేని పరిస్థితులలో చేయి పనిచేయట్లేదు అని కుటుంబ సభ్యులతో ప్రతిరోజు పరిశ్రమ దగ్గరికి వెళ్లిన పరిశ్రమ యజమాని పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నాడని సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కమిటీకి సర్వే చేస్తున్న సందర్భంలో తన గోడను వినిపించారు. వెంటనే పరిశ్రమలో ఉన్న సిబ్బందితో మాట్లాడి ఈ కార్మికుడికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఒకవేళ కార్మికుడికి న్యాయం చేయని యెడల న్యాయ పోరాటానికి సిద్ధమవుతామన్నారు.





పులిగుట్ట దుర్గా భవాని అమ్మ వారి వెండి కళ్ళు ఒలుచుకు పోయిన దొంగలు



దుర్గా భవాని అమ్మ వారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

# పులిగుట్ట దుర్గా భవాని అమ్మవారి విగ్రహం ధ్వంసం

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ సమీపంలో గల పురాతన పులిగుట్ట దుర్గాభవాని అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం అమ్మవారి దర్శనం కోసం వెళ్ళిన భక్తులకు అమ్మవారి విగ్రహం ధ్వసమై ఉండటం చూసి స్థానికులకు తెలియజేశారు. లక్ష్మి గూడ ప్రజలకు తెలుపడంతో వారు మైలార్ దేవ్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పులిగుట్ట దుర్గామాత అమ్మవారి దేవాలయానికి వెళ్లి చూడగా అమ్మవారి విగ్రహానికి ఉన్న చేతులను, కాళ్లను విడగొట్టడం గమనించారు. దొంగలు అమ్మవారి కళ్ళకు ఉన్న వెండి కళ్ళను పెకిలించి తీసుకువెళ్లారు. దేవాలయంలో ఉన్న కానుకల హుండీని దోచుకెల్లారు. దేవాలయం మధ్యలో తవ్వకాలు జరిపారు. విగ్రహాన్ని కదుపుదామని విశ్వ ప్రయత్నం చేసి నట్లు ఆనవాలు ఉన్నాయి. అయితే ఎవ్వరు ఈ పని చేశారో ...అనే విషయంపై మైలార్ దేవ్ పల్లి పోలీసులు ఆరా తీస్తున్నారు. దుర్గాభవాని అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారని తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో దేవాలయం వద్దకు చేరుకొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పత్తి కుంట వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న గణేష్ ఉత్సవాసమితి ప్రతినిధులు, అధికారులు

# గణేష్ ఉత్సవాల ఏర్పాట్లును సకాలంలో చేపట్టాలి: గణేష్ ఉత్స సమితి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం) గణేష్ ఉత్సవ ఏర్పాట్లను సకాలంలో చేపట్టాలని రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అధికారులను కోరారు. గురువారం రాజేంద్రనగర్ లోని హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ రవికుమార్ ,ఏ ఈ వెంకోభ , శానిటేషన్ డి ఇ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు సందర్శించి పరిశీలించారు. 7 వ తేదీన గణేష్ ప్రతిష్ట నుండి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్ కోరారు .ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మల్లా రెడ్డి, ఎం కొమరయ్య , జోగి రవి.జి బాబురావు డి సత్యనారాయణ తొందుపల్లి మల్లేష్ ఈ వేణుగోపాల్ స్ జయనంద్ రెడ్డి పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



యోగ గురువును సన్మానిస్తున్న శిక్షకులు

# ఘనంగా యోగా గురూజీ మూల్ చంద్ శర్మ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం లో ప్రతీ రోజు ఉదయం ఉచితం గా యోగా నేర్పు తున్న యోగా గురూజీ మూల్ చంద్ శర్మ జన్మదినం సందర్భంగా గురువారం శిక్షకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. యోగా విద్యార్థులు అందరు ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల దినోత్సవం సెప్టెంబర్ 5 వ తేదీ అదే రోజు గురూజీ పుట్టిన రోజు కావడం మా అందరి అదృష్టం గా బావిస్తూ వారికి ఘనంగా సన్మానించారు. వారితో పాటు చిన్న గురూజీ అజిత్ సింగ్ గురూజీ రాని రోజు చిన్న గురూజీ అజిత్ సింగ్ యోగ నేర్పుతారు వారికి వారితో పాటు ఆశిష్ గార్కి సన్మానం చేయడం జరిగింది ఇక్కడ దాదాపు 25 సంవత్సరాల నుండి యోగ నేర్పడం జరుగుతుంది ఎంతో మంది రావడం వారి ఆరోగ్యాలు బాగుచేసుకోవడం జరుగుతుంది అనేక మంది విద్యార్థులు యూనివర్శిటీ ఉద్యోగస్తులు మహిళలు ప్రతీ రోజు ఉదయం రావడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పెద్దలు శ్రీరాంరెడ్డి . వై శ్రీధర్.రాజశేఖర్ రెడ్డి , డాక్టర్ దాష్మన్త్ రెడ్డి నరేందర్ రెడ్డి. సాహు .బాల్ రెడ్డి. సురేందర్ రెడ్డి శివకంచి రెడ్డి నారాయణ. చంద్రయ్య.జంగయ్య.పెంటయ్య.శివకుమార్.మనిదీప్.రేఖ.మాధురి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# మామిడి కుంటలో నీరు ఉండకుండ చేస్తున్న పారిశ్రామిక వేత్తలు

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం): గగన్ పహాడ్ మామిడికుంట చెరువులో నీరు నిలువ ఉండకుండా వచ్చినవి వచ్చినట్లు కిందికి వెళ్లే టట్లు స్థానిక వ్యాపారులు కుట్ట చేస్తున్నారు. చెరువు కట్టను సరిగ్గా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మామిడికుంట నిండడంతో చెరువు మంచిగా కనిపించిందని, అయితే తూములు , కట్ట సరిగా లేకపోవడం వల్ల నీరంత కిందికి వెళ్లిపోతుందని గగన్ పహాడ్ వాసులు వాపోయారు. మామిడికుంట చెరువు సర్వే నెంబర్ 247లో 19.15 ఎకరాలలో విస్తరించి ఉందన్నారు . ఈ చెరువు శిఖం పట్టా కావడంతో చెరువులో నీరు ఉండకుండా శిఖం పట్టా ఉన్నవారు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పన్నాగం పన్ని చెరువులో నీళ్లు ఉండకుండా చేస్తున్నారని గగన్ పహాడ్ బస్తీకి చెందిన యువకులు వాపోతున్నారు. మామిడికుంట చెరువు నిండినప్పుడు నీళ్లు అలుగు పారాలి కాని ...కింది భాగంలో నుంచి నాలా లాగా కట్టడంతో మామిడికుంట ఒక్కరోజులోనే ఖాళీ అవుతుందన్నారు. అప్పచెరువులో కూడా నాలా కిందికి ఉండడంతో అక్కడ కూడా ఒక్క చుక్క నీరు చెరువు లో నిలువ ఉండటం లేదని గుర్తు చేశారు. ఈ చెరువులు వాటి కట్టల నిర్మాణపై హైడ్రా అదికారులు దృష్టి సారించాలని గగన్ పహాడ్ బస్తీ ప్రజలు కోరుతున్నారు.



చెరువు లోంచి క్రిందకు పారుతున్న నీరు



ఉపాధ్యాయినీలకు బహుమతులు అందచేసిన పాఠశాల నిర్వాహకులు రవీందర్, ప్రిన్సిపాల్ సబిత లు

# ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నార్సింగ్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం) : పుప్పాలగూడలోని ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ స్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకుల్లో ఒకరైన రవీందర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సబిత నేతృత్వంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు . విద్యార్థుల చేత పలు కార్యక్రమాలు చేయించారు. ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున బహుమతులను అందజేశారు.



పుప్పాల్‌గూడలోని ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# మధుబన్ కాలనీ బాప్టిస్ట్ చర్చ్‌లో రాజేంద్రనగర్ మండల పాస్టరమ్మ ల ప్రార్థన కూడిక



బైబిల్ సందేశాలను అందచేస్తున్న సిస్టర్ కె స్పందన సుందర్ పాల్



ప్రార్థన కూడికలో పాల్గొన్న పాస్టరమ్మలు

### బైబిల్ సందేశాలను అందచేసిన సిస్టర్ కె. స్పందన సుందర్ పాల్

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం):క్రైస్తవ సంఘాల పాస్టరమ్మలు విశ్వాసులకు అందుబాటులో ఉంటూ దేవుని కోసం పనిచేసే వారిగా ఉండాలని రాజేంద్రనగర్ మండల పాస్టరమ్మల ఫెలోషిప్ కార్యవర్గ సభ్యురాలు సిస్టర్ కె. స్పందన సుందర్ పాల్ అన్నారు. పాస్టరమ్మ ల ఫెలోషిప్ సలహాదారు రాలు సిస్టర్ హెబ్సిబా అధ్యక్షత న గురువారం మధుబన్ కాలనీ లో గల బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన పాస్టరమ్మల ఫెలోషిప్ సమావేశంలో స్పందన సుందర్ పాల్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం దేవుని లో ప్రార్థన చేస్తూ ఆయన లో నాట బడే వారిగా ఉండాలన్నారు. ఎక్కువగా యేసయ్య తో సహవాసం చేసే వారిగా ఉండాలన్నారు. దేవుని కోసం పని చేయాలన్నారు. దేశ భక్తి, దైవ భక్తి కలిగి ఉండటం మంచిదన్నారు. బైబిల్ లో దెబోరా దేశభక్తి, దైవ భక్తి కలిగి ముందుకు సాగి అనేక ఆశీర్వాదాలు పొందుకుందని గుర్తు చేశారు. దేవుని లో అవకాశాలు వచ్చినప్పుడు కాదనకూడదన్నారు. మనం ముందుకు సాగితే ఆయనే నడిపిస్తారన్నారు. పాస్టరమ్మ ల ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి సిస్టర్ ఎన్. స్వర్ణ రాజారామ్ మాట్లాడుతూ, యేసయ్య మనకందరికీ గురువు అని తెలిపారు. టీచర్స్ డే రోజు మనం యేసయ్య ను ఆరాధించే వారిగా ఉండాలన్నారు. సంఘ పాస్టరమ్మ లు గా మనం కూడా విశ్వాసులకు ఉపాధ్యాయుల వంటి వారమన్నారు. కార్యక్రమంలో పాస్టరమ్మ ల ఫెలోషిప్ అధ్యక్షురాలు సిస్టర్ పి. అనురాధ స్వర్ణ కుమార్, బాప్టిస్ట్ చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ ఎం. సులోచన విజయ్ కుమార్ లు పాల్గొన్నారు. ముగింపు ప్రార్థన బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఎం. విజయ్ కుమార్ చేశారు.

# దేశానికి మేధావులను అందిస్తున్నది ఉపాధ్యాయులే: పడమటి శ్రీధర్ రెడ్డి

### శివరాంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం): దేశానికి మేధావులను అందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించు కోవడం మంచిదని శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాంపల్లి బస్తీలో గల పాఠశాలలలో విద్యా బోధన అందిస్తున్న 80 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. వీకర్ సెక్షన్ ప్రైమరీ స్కూల్, దళిత బస్తి ప్రైమరీ స్కూల్, శివరాంపల్లి ప్రైమరీ స్కూల్, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని కొనియాడారు. మంచి విద్యార్థిగా, క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులు నరసింహ చారి, సుదర్శన్, సుధాకర్, కృష్ణయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ప్రాథమిక పాఠశాల అధ్యక్షురాలు బద్దం అంజమ్మ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే :**

రాజేంద్రనగర్ మండలం నుంచి రంగారెడ్డి జిల్లా స్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డులకు ఆరుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వారిలో మైలార్ దేవ్ పల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి . జవహార్ లాల్, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయినీ రూపా దేవి, రవి బ్రిలియంట్ హైస్కూల్ కు చెందిన స్వప్న శ్రీరామ్, మదినా మజీద్ ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన ఆసియా బేగం , ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాల చెందిన ఎ. మంజుల, గగన్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె పూల్ సింగ్‌లు ఉన్నారు.



శివరాంపల్లి లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పడమటి శ్రీధర్ రెడ్డి



# భారీగా పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

షాద్ నగర్,సెప్టెంబర్5(ప్రభాత ఉదయం) సభ్యత్వ నమోదు భారీ సంఖ్యలో చేపట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి కోరారు. గురువారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా చౌదరిగూడ, మండల, షాద్ నగర్ లో జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపడుతున్న దేశ ప్రగతి కార్యక్రమాలు, పేద ప్రజల సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకెళ్లి పార్టీ కి ప్రజలు చేరువ అయ్యేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురుమయ్య ,సభ్యత రంగారెడ్డి జిల్లా సహ ప్రముఖ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాల చారి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గురువు రేవతి శ్యామ్ సుందర్ రెడ్డిలకు పూర్వ విద్యార్థి గాడిలా అద్విక్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కొత్తకోట, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రేవతి శ్యామ్ సుందర్ రెడ్డిలను పూర్వ విద్యార్థి గాడిల అద్విక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా వారు పాఠశాలలో తమకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజా రమేష్, సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గురు విష్ణువర్ధన్ రెడ్డి సన్మానిస్తున్న గాడిల అద్విక్



యోగా గురువులకు సన్మానం చేస్తున్న శిష్యులు

# యోగా గురువులకు సన్మానం

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం లైబ్రెరీ ప్రాంగణంలో ప్రతీ రోజు ఉదయం ఉచితం గా యోగా నేర్పు తున్న యోగా గురూజీ మూల్ చంద్ శర్మ జన్మదినం సందర్భంగా యోగా విద్యార్థులు ఆయనను సన్మానించారు. ఉపాధ్యాయుల దినోత్సవం రోజు గురూజీ పుట్టిన రోజు కావడం మా అందరి అదృష్టం గా బావిస్తున్నామని శిష్యులు తెలిపారు. గురూజీ రాని రోజు చిన్న గురూజీ అజిత్ సింగ్ యోగ నేర్పుతారని, ఆయనకు కూడా సన్మానం చేయడం జరిగిందన్నారు. వారితో పాటు ఆశిష్ కు సన్మానం చేయడం జరిగింది. 25 సంవత్సరాల నుండి వ్యవసాయ విశ్వవిద్యాలయం లైబ్రెరీ వద్ద యోగా నేర్పడం జరుగుతుందన్నారు. ఎంతో మంది రావడం వారి ఆరోగ్యాలు బాగుచేసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. అనేక మంది విద్యార్థులు, యూనివర్శిటీ ఉద్యోగస్తులు, మహిళలు ప్రతీ రోజు ఉదయం యోగా నేర్చు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంరెడ్డి , వై శ్రీధర్.రాజశేఖర్ రెడ్డి %ఎతీ% దాష్మన్త్ రెడ్డి నరేందర్ రెడ్డి. సాహు .బాల్ రెడ్డి. సురేందర్ రెడ్డి శివకంచి రెడ్డి నారాయణ. చంద్రయ్య. జంగయ్య. పెంటయ్య. శివకుమార్. మనిదీప్. రేఖ. మాధురి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మణికొండ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డికి బెయిల్ నిరాకరణ

### మణికొండ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి బెయిల్ పిటిషన్‌ను స్థానిక కోర్టు తిరస్కరించింది.

### మణికొండ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డికి బెయిల్ నిరాకరణ



సిటీబ్యూరో, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం): అవినీతి నిరోధక శాఖ ఏసీబీ వలలో చిక్కిన హైదరాబాద్‌లోని మణికొండ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి బెయిల్ పిటిషన్‌ను స్థానిక కోర్టు తిరస్కరించింది. ఆగస్ట్ 21న నల్లా కనెక్షన్ కోసం మేనేజర్ స్ఫూర్తిరెడ్డి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్‌గౌడ్‌ను రూ.30వేలు లంచం తీసుకుంటుండగా హైదరాబాద్ సిటీ రేంజ్–2 యూనిట్ ఏసీబీకి పట్టుబడ్డారు. అయితే, మేనేజర్ స్ఫూర్తి తాను నిర్దోషిని అంటూ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కోర్టులో వాదనలు జరిగాయి. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌తో తన కుమార్తె బాధపడుతుండటంతో ఆమె బెయిల్ కోరారు. అయితే, ఏసీబీ తరపు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ కేసుకు సంబంధించి దర్యాప్తు ప్రాథమిక దశలో ఉండటం.. ఇంకా చాలా మంది సాక్షులను విచారించి, ముఖ్యమైన పత్రాలను సేకరించాల్సి ఉన్నదని కోర్టుకు తెలిపారు. మరోవైపు పిటిషనర్ బెయిల్‌పై విడుదల అయితే సాక్షులను ఆమె ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి వివరిస్తూ.. ఇక్కడ పిటిషనర్ మైనర్ కుమార్తె ఆటిజం డిజార్డర్‌తో బాధపడుతోందని పిటిషనర్ వాదన ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, దర్యాప్తు దశలో కేసు ఉన్న నేపథ్యంలో వాదనను పరిగణనలోకి తీసుకోలేమని స్ఫూర్తి రెడ్డికి బెయిల్ నిరాకరించారు. కాగా, లంచం తీసుకుంటూ పట్టుబడ్డ స్ఫూర్తిరెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు వల వేసి పట్టుకున్నారు. అయితే, సోదాలకు వెళ్లే సమయంలో ఏసీబీ అధికారులకే స్ఫూర్తి చుక్కలు చూపించారు. దాదాపు రెండుగంటల పాటు తాను ఉంటున్న ఇంటి అడ్రస్‌ను చెప్పలేదు. తప్పుడు అడ్రస్‌లు చెబుతూ అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపణలు వచ్చాయి. చివరకు అధికారులు ఇంటి అడ్రస్‌ను తెలుసుకొని వెళ్లారు. అనంతరం సోదాలు నిర్వహించగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ఉపాధి పనుల్లో భారీగా అవకతవకలు

### తూ తూ మంత్రంగా సోషల్ అడిట్

### సామాజిక తనిఖీ బృందాలను మేనేజ్ చేస్తున్నారన్నా ప్రధాన ఆరోపణలు

### చాటింపులు లేకుండానే గ్రామసభలు ముగింపు



కొండాపురం గ్రామంలో సోషల్‌అడిట్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)జాతీయ గ్రామీణా ఉపాధి పథకంలో భారీగా అవకవతవకలు జరిగినట్లుఆరోపణలు వస్తున్నాయి. ఉపాధి హామీలలో పనులకు రాని కూలీలకు కూడా మస్తర్లు వేశారని, పనులు చేసిన వారికి కొంతమందికి పేమెంట్లు చెల్లించలేదని ఉపాధి కూలీలు ఆరోపించారు. కొన్ని చోట్ల పనులు చేయకున్న చేసినట్లు మస్టర్లు క్రియేట్ చేసి బిల్లులు కాజేశారని, కొన్ని కావాలనే మట్టిరోడ్ల పనులపై చేసిన పనులకే మళ్లీ బిల్లులు పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా రైతు పొలాలో నిర్వహించు ల్యాండ్ లేవింగ్ పనులు చేయకుండానే పనులు జరిగినట్లు మస్టర్లు క్రియేట్ చేశారనీ ప్రధాన ఆరోపణలు. అయితే కార్యదర్శులకు ఉపాధిహామీ పనులపై అవగహన లేకపోవడంతోనే ఈ అవకవతవకలు జరిగాయని తెలుస్తోంది. ఉపాధి పథకంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా నాలుగు రకాల నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. అందులో ప్రధానమైన సోషల్ ఆడిట్ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఈ పథకంలో చేసిన ప్రతి పనినీ క్షుణ్ణంగా సామాజిక తనిఖీ విభాగం తనిఖీ చేయాలి. అవకతవకలు గుర్తిస్తే, అందుకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి, అవినీతి జరిగిన మొత్తం రికవరీ చేసేందుకు సిఫారసులు చేస్తారు. కానీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ అడిట్ పై నిఘా కొరవడిందన్న ఆరోపణలొస్తున్నాయి. ఉపాధి హామీలో ఎన్ని తప్పులున్నా సోషల్ అడిట్ లో మాత్రం తనిఖీలు తూ తూ మంత్రంగా చేసి.. కప్పిపుచ్చుతూ సరిపెట్టుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా సామాజిక తనిఖీ బృందాలు సరిగా తనిఖీలు చేపట్టలేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. కేటిదొడ్డి మండలంలో 2023-2024 సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీలను ఆయా గ్రామాలలో సోషల్ అడిట్ ద్వారా చేపట్టారు. కేటిదొడ్డి మండలంలో మొత్తం 23 గ్రామాలకు గాను 2023-2024 సంవత్సరానికి సెప్టెంబర్ 1నుంచి సెప్టెంబర్ 10 తేది వరకు సోషల్ అడిట్ చేపట్టారు. సోషల్ అడిట్ ఉపాధి పనులు, కూలీల కు చెల్లించిన వేతనాలు తదితర అంశాలపై సామాజిక తనిఖీ నిర్వహించారు. కాగ సోషల్ అడిట్ కు వచ్చిన బృందం తూ తూ మంత్రంగా సోషల్ అడిట్ నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాజిక తనిఖీ బృందాలు సరిగా తనిఖీలు చేపట్టడంలేదని, వారిని మేనేజ్ చేసి సరిపెడుతున్నారని ప్రధాన ఆరోపణలు వినవస్తున్నాయి. సోషల్ అడిట్ ద్వారా నిర్వహించు ప్రజావేదికను అయా గ్రామాలలో ఎలాంటి చాటింపు చేపట్టకుండా గుట్టు చప్పుడుగా గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ అడిట్ కు ఎలాంటి చాటింపు లేకపోవడంతో ఈ సమావేశానికి ప్రజలు ఎవరూ హాజరు కాకపోవడం గమనార్హం. ఏది ఏమైనా ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై సోషల్ అడిట్ నిర్వహించి. అవకవతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కేటిదొడ్డి మండల ఎంపిడిఓ కృష్ణమోహన్ ను వివరణ కోరగా.... సోషల్ అడిట్ లో అవకతవకలను పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. సోషల్ అడిట్ సందర్భంగా గ్రామ సభలకు ముందుగానే చాటింపు చేయించామన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### నార్సింగి మున్సిపాలిటీలో 10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

నార్సింగి, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం) ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి మునిసిపాలిటీ పరిధిలో గల 1,2,3,11,12,13 ,14వ వార్డులలో రూ. 10.10 కోట్లతో శాసనసభ సభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ,ముదిరాజ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి లతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు ప్రణాళిక విధంగా నాణ్యతగా చేపట్టాలని అధికారులకు ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మైలరం నాగపూర్ణ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ గోపాల విజయ్ , కౌన్సిలర్స్ బొల్లి యధమ్మ , దార్గుపల్లి రేఖాయదగిరి , దుర్గేష్ యాదవ్ , శివారెడ్డి , కె లక్ష్మీ ప్రవల్లిక కిరణ్ , గోపాల సునీత గణేష్ , గున్నాల అమరేందర్ రెడ్డి , విజేత ప్రశాంత్ యాదవ్ , ఆదిత్య రెడ్డి , నరేష్ , డి ఈ నరసింహ రాజు, మేనేజర్ యోగేష్ , ఏ ఈ శ్రీనివాస్ , మున్సిపల్ సిబ్బంది , ముఖ్య ప్రజా ప్రతినిధులు , ప్రజలు పాల్గొన్నారు. గురువారం నార్సింగి మునిసిపాలిటీ పరిధిలో గల 1,2,3,11,12,13 ,14వ వార్డులలో రూ. 10.10 కోట్లతో శాసనసభ సభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ,ముదిరాజ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి లతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు ప్రణాళిక విధంగా నాణ్యతగా చేపట్టాలని అధికారులకు ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మైలరం నాగపూర్ణ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ గోపాల విజయ్ , కౌన్సిలర్స్ బొల్లి యధమ్మ , దార్గుపల్లి రేఖాయదగిరి , దుర్గేష్ యాదవ్ , శివారెడ్డి , కె లక్ష్మీ ప్రవల్లిక కిరణ్ , గోపాల సునీత గణేష్ , గున్నాల అమరేందర్ రెడ్డి , విజేత ప్రశాంత్ యాదవ్ , ఆదిత్య రెడ్డి , నరేష్ , డి ఈ నరసింహ రాజు, మేనేజర్ యోగేష్ , ఏ ఈ శ్రీనివాస్ , మున్సిపల్ సిబ్బంది , ముఖ్య ప్రజా ప్రతినిధులు , ప్రజలు పాల్గొన్నారు.



పత్తి కుంట వద్ద గణేష్ ఉత్సవ సమితి నాయకులు, మున్సిపల్ అధికారులు

# పత్తి కుంటను సందర్శించిన భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, అధికారులు

బుద్వేల్, సెప్టెంబర్5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ రవికుమార్ , ఏ ఈ వెంకోభ, శానిటేషన్ డి ఇ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ నెల 7వ తేదీన వినాయక చవితి నుండి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్ అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎన్. మల్లా రెడ్డి, ఎం కొమరయ్య , జోగి రవి, జి బాబురావు, డి సత్యనారాయణ, టి. మల్లేష్, ఈ వేణుగోపాల్, ఎస్. జయనంద్ రెడ్డి , పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం రాత్రి పడ్డ పెద్ద వర్షం వల్ల నీళ్ళు రోడ్డు పైకి రావడంతో నీళ్ళు పోవడానికి దారి చేయడం జరిగింది. ప్రతీ సంవత్సరం మాదిరిగా పత్తి కుంట మంచి నీళ్ళ తో నిండి కళ కళ లాడుతుందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కోరారు.




వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి దొడ్డెన్న , వైస్ చైర్మన్ గా కొమ్ము కుమార్ ల కు నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

# అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఉప్పరి దొడ్డెన్న, వైస్ చైర్మన్‌గా కొమ్ము కుమార్

గద్వాల ప్రతినిధి,సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం) అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ గా ఉప్పరి దొడ్డెన్న, వైస్ చైర్మన్ గా కొమ్ముకుమార్, 16 మందిని కమిటి సభ్యులుగా నియమిస్తూ గతనెల 31 రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డు పాలక వర్గం ప్రొసెడింగ్ కాఫీలను గురువారం ఏ ఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా కమిటీ చైర్మన్ దొడ్డెన్న , వైస్ చైర్మన్ కొమ్ము కుమార్‌లు అందుకున్నారు. హైదరాబాదులోని సంపత్ కుమార్ నివాసంలో జీవో పత్రాన్ని అందుకున్న అనంతరం వారు ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి కి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్‌కు పితృవియోగం



దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి కృష్ణారెడ్డి (ఫైల్ ఫోటో)



పితృ వియోగం కలిగిన ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు డాక్టర్ బి చిన్నారెడ్డి



ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి

### ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన ప్రముఖులు

దేవరకద్ర(చిన్న చింతకుంట), సెప్టెంబర్5(ప్రభాత ఉదయం) దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కు పితృవియోగం కలిగింది. గురువారం ఎమ్మెల్యే జిఎంఆర్ మాతృమూర్తి గవినోళ్ల కృష్ణారెడ్డి నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలం ధమగ్నపూర్ లో స్వర్గస్తులైనారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి జి. కృష్ణారెడ్డి మరణ వార్త తెలుసుకున్న పలువు రు కృష్ణారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ని, వారి కుటుంబ సభ్యులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం. శ్రీనివాస్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.